# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.21.05.2025.

## దురుద్దేశ పూర్వకంగా చీటింగ్ చేసిన కేసులో నిందితునికి రెండు సంవత్సరాల జైలుశిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

ఎన్.టి.ఆర్ జిల్లా, పోలీసు కమిషనరేట్ పరిధిలోని కృష్ణలంక పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: 29/2017 u/s 403,420 IPC కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు (38 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**21-05-2025** వ తేదీన 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి నెట్టం రాధిక గారు నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఫిర్యాది కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో మెట్లబజార్ ఏరియాలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది తల్లికి అవసరాల నిమిత్తం కృష్ణ లంక SBI బ్యాంకు, భాస్కరరావు పేట బ్రాంచ్ నందు ఫిర్యాది అకౌంట్ నుండి ఫిర్యాది తల్లి అకౌంట్ కు మూడు లక్షల రూపాయలను వేయు సమయంలో అకౌంట్ నంబర్ చివరి అంకె తప్పుగా వేసినట్లు దాని వలన డబ్బులు ఫిర్యాది తల్లి అకౌంట్ కు వెళ్లకుండా మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు అకౌంట్ లో పడినట్లు తెలిసికుని వారితో ఫోన్ లో మాట్లాడగా డబ్బులు తిరిగి ఇస్తాను అని చెప్పి ఇవ్వకుండా అతని బంగారపు వస్తువులను విడిపించుకున్నట్లు, ఎప్పుడు అడిగినా ఇస్తాను అంటూ కొద్ది రోజుల తరువాత నేను ఇవ్వను అని చెప్పినట్లు, కావాలని దురుద్దేశ పూర్వకంగా డబ్బులు వాడుకుని మోసం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కృష్ణ లంక పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించడమైనది.

దర్యాప్తులో భాగంగా ఎస్. ఐ. గారికి రాబడిన సమాచారం మేరకు ది.**05-03-2017** వ తేదిన భవిశెట్టి సురేంద్రబాబు ను అరెస్టు చేసి, కోర్టు లో ప్రవేశపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన మచిలీపట్టణం, నెలకుర్రు గ్రామానికి చెందిన భవిశెట్టి సురేంద్రబాబు (38 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**21-05-2025** వ తేదీన 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి నెట్టం రాధిక గారు నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. జరిమానా నుండి బాధితులకు రూ.9,000/- ఇవ్వాలని ఆదేశించడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వై. సత్య వాణి గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు గారు, ప్రస్తుత కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.వి.వి.నాగరాజు గారు, అప్పటి ఎస్.ఐ. శ్రీ టి.మురళి గారు మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★